కేకవేసింది. ఐనా కుతూహలం కర్కశాలవారు మేల్కొనలేదు.

పుల్లారావు ఆఫీసుకు వెళ్ళాక, పిల్లలను బడిలో వదలివచ్చాక ఒంటరిగా కూర్చున్న అలివేలుకు యెన్నెన్నో వూహాలు. మొగుడు రాగానే బజారుకు ప్రయాణం అయ్యింది.


అందమునకు, వర్చస్సునకు
నేషనల్స్
కాశ్మీర్ స్నో
మరియు
తాల్కమ్ పౌడర్
మరియు
లెవండర్
బ్రిలియంటైన్
మరియు
దిల్ కుష్ అగరుబత్తి




తయారు చేయువారు:
ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ,
(మద్రాస్) మద్రాస్-32


# కొండనుతవ్వి...

క్రదబోసు. ఆ ఋనువజివ్వలు అంత గట్టిగాలేవు. ఆ యెలుక ఆ జివ్వలను పళ్ళతో కొరికేస్తుందేమోనన్న అనుమానం. అంతకంటే మంచిది వాడిదగ్గరలేదు. ఎంత చెప్పాడు? రెండురూపాయలు. వాళ్ళవూర్లో రూపాయికైనా యెవరికీ అక్కర్లేదు. వాళ్ళ స్నేహితుడెవడో అర్థరూపాయికి కొని యింకో వూరినుంచి తెచ్చినట్టు జ్ఞాపకం. బోను లోపలిస్ని యేకరువు పెట్టి రూపాయిచేసుకో అంది అలివేలు.

'బేరం చెప్పిన షాపుకు పొమ్మన్నా' డు షాపువాడు.

'ఏంవూరిదీ? మహాపట్నం. పిండే మనుషులు. సంసారులనే పిండేస్తున్నారు!' ఇద్దరికీ కోపం వచ్చింది. ఇంకో షాపు వుండదా అని వెళిపోయారు. ఆ షాపువాడు రేపు వస్తారన్నాడు. రేపటివరకు ఆగడమెలా? తిరిగి తిరిగి గతిలేక మళ్ళీ మొదటివాని దగ్గరకే వచ్చారు. నల్లని యమకింకరునిలా కనిపించాడు వాడు. రక్తాన్ని పీల్చే జలగ అనుకున్నారు. వాడు మరీ టెక్కు చూపిస్తున్నాడు. ఒక్కపైసా తక్కువలేదన్నాడు. ఇష్టమైతే కొనండి కష్టమైతే పొమ్మన్నాడు. మంచివాళ్ళను దోచే దొంగదగ్గిరే, దొంగనివట్టే ఆయుధం వుండాలా?

'ఛీఛీ యీ వూర్లో అంతా మోసమే నండీ...మన వూర్లో యింత అన్యాయం లేదు. వేగిరం బదిలీ చెయ్యించుకోండి.'

విలాగో బోనుతో యిల్లు చేరుకున్నారు. ఆరాత్రి ఉల్లిపాయిముక్క యెరగా పెట్టి... బోను యెక్కడపెట్టాలని తర్జన భర్జనలు చేసుకున్నాక, ఇక్కడకాదు అక్కడని అనుకున్నాక, దాని విషయంలో యిద్దరూ కాస్త విసవిసలాడుకున్నాక—బీరువా కొంత ముందుకు జరిపి ఆ సందులో పెట్టారు. మొగుడు నిద్దరపోతాడేమోనని నాలుగు మంచిమాటలాడి—బాగా అలంకరించుకుని ఏనాటిదో—ఎక్కడ దాచినదో కాస్త సెంటు రాసుకుని, కబుర్లలో పెట్టినా తొమ్మిది గంటలకే మహారాజుగారు గుర్రులింతలు తీస్తున్నాడు. మురదిపోయిన కాశీమజిలీకథో, చిలకచెప్పినకథనో— చెప్పాలని నెమరునేసుకుంటున్న సమయంలో అతగాడు పరుపుపైపడ్డాడు. ఐనా ఆమె కథ మొదలు పెట్టేసింది. అతగాడు వూకొట్టగానే గుర్రులోనికి వచ్చేశాడు. 'వెధవ యెలుక ఆ గుర్రుకైనా భయపడిరావటం మానొ కూడదా? ఎలాయైతే యీ గుర్రు వరప్రసాదమని భావించేదాన్ని' అనుకుంది. ఐనా యెలుక వచ్చింది. బాగా బలం పుంజుకుని వచ్చిందేమో? చప్పుడు చేసింది గానీ తగ్గలేదు. సయ్యాటలం సాగిపోతోంది. సింహంలా గర్జించింది. పెరుగుట విరుగుటకొరకే ..తనలాంటి తప్పులెరగని వాళ్ళపై దాడిచేస్తే దేముడు లేడూ? ఉల్లిపాయ. మాంచి ఘాటైనపాయ. అది కోస్తుంటే తన కళ్ళలోనించి నీరుకారాయి. అది అందుకోగానే బోనులోపడుతుంది. ఎవరుచంపుతారు? పనిమనిషి. అది కాదంటే, ఈయన. అంత పెద్ద గుర్రు తీయగల మనిషి యింత చిన్న జంతువును చంపలేరా? ఈయన చంపుతారా? చంపితే మా పిల్లకేమైనా జబ్బులు రావచ్చు. ఎక్కడో వదలాలి. ఎవరు వదుల్తారు? ఇరుగుపొరుగుతో అంత సఖ్యతలేదు. వాళ్ళతో కలవడానికి మనసు పుట్టలేదు. పొరుగువాళ్ళు చేపలు మాంసం తిని జీవించే వాళ్ళు. క్రిందావిడ పోటీల మనిషి. ఆ చిక్కులు విడిపించుకోలేం. ఆ లేచివచ్చిన మనిషి— గుడ్లగూబకళ్ళది... అలాగే చూస్తుంది. పేరుమాత్రం సరళ—ఆమెలో యే సరళతా కనిపించలేదు అలివేలుకు. అలా తనవేపు చూస్తుందేం? 'అతను సన్నంగా నేను లావుగా వున్నాననా? ఎవరి ఒళ్ళు వాళ్ళది, ఎవరి బ్రతుకు వాళ్ళది!'

'లేవండి—పుణ్యం వుంటుంది.'

లేచాడు పుల్లారావు 'పడిందా?' అని. లేదనగానే బలవంతాన తెలివేసి పడ్డాడు. ఎంతకీ బోను చప్పుడు వినిపించకపోగానే విసిగి బోను రెండు మూడు చోట్ల మార్చాడు. అయినా అది 'మీ వన్నాగం వసిగట్టాము. మిమ్మల్ని యేడిపిస్తా' నన్నట్టు నేకుపోస్తూ ఎవరు యిటూ అటూ పరుగెత్తి, దాగుడుమూతలు ఆడిపించేస్తోంది. అతగాడు విసిగిపోయాడు. ఆమె కోపం పట్టలేకపోతోంది. పాపం—పెద్దవాళ్ళు చంపడం పాపం కాదు దొంగల్ని పురెక్కించడం తప్పు? దోచేవాళ్ళను లేకుండా చేయటం మంచిదే. అప్పుడే లోకకళ్యాణం! అప్పుడే మంచివాళ్ళు హాయిగా వుంటారు ఈ యెలుకను పట్టాలి. పట్టి చంపాలి...!

అయితే ఆ రాత్రి ... తెలివేసి యెదురు చూసే క్షణాల్లో—ఎప్పుడూ అనుకోని గుసగుసలు. ఆవేదన అతిశయించిన గుండెల్లో, ఆవే

కాన్నీ వెల్లువలా ప్రవహింపజేసాయి. ఎంత ఆనందం! ఏనాడూ యింత దగ్గరగా లేరు. ఏనాడూ యిన్ని కోరికలు ఒక్క కోరికై తీరలేదు. ఏనాడూ యిన్ని సమస్యలు ఒక్క సమస్యయై పరిష్కారానికి దగ్గరైనట్లు అనిపించలేదు...

తెల్లవారినా యేలుక పడలేదు. మళ్ళీ ఆవేదన — ఆవేదన. పిల్లలని స్కూల్లో వదలి వస్తూంటే సరళ గుడ్లగూబ కళ్ళతో చూస్తూ మెట్ల దగ్గర దిగువ గుమ్మం దగ్గర నిల్చొని 'దాత్రి మీ యింట్లో యేమిటి గొడవ?' దీనికెలా తెలుసన్నట్లు





గర్భవతి అయిన తల్లి పప్పు
అన్నం తోపాటు సమృద్ధిగా
ఆకుకూరలు
తినకపోతే కలగబోయే
కుమారుడు బుద్ధిబలము
దేహబలము
లేనివాడుగా
పెరగవచ్చు

CARE-585/71-ACIL-TEL(I)

గర్భవతిగావున్న సమయంలో తల్లి తన విషయంలో అశ్రద్ధ వహించడానికి వీలులేదు. ఆమె తినే ఆహారం మంచిదే అయినా మాతా శిశువులకు అది చాలదు. ఆమె గర్భంలోవున్న శిశువు దేహానికీ మనస్సుకీ బలమిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం ఆమెకు ఎంతో అవసరం. ఈ బలవర్ధక పదార్థాలు వేటిలో లభిస్తాయి?

ఆధునిక విజ్ఞానం ఈ ప్రశ్నకి సరియైన సమాధానమిచ్చింది. 'ఆకు కూరలు!' ఎంతో చవుక. ఎప్పుడు కావల్సినా దొరుకుతాయి. వీటిలో దేహానికి పుష్టి, బలము కల్గచేసే విటమిన్లు, లోహములు చాలా వున్నాయి. తల్లికి కలగబోయే శిశువుకి కావల్సిన బలవర్ధక ఆహార అవసరానికి ఆకుకూరలు అధికంగా వాడకమే మార్గం.

అందుచేత గర్భిణీ స్త్రీ, ఆమె తినే పప్పు అన్నంతోపాటు ఆకు కూరలు సమృద్ధిగా తినాలి. ఈ కాస్త పనిచేస్తే మీ కుమారుడు యావజ్జీవం బలహీనుడుగా వుండకుండా అరికట్టగల్గుతాడు.

**స్త్రీ గర్భవతిగానున్నప్పుడు సమృద్ధిగా ఆకు కూరలు తింటే ఆమెకు, పుట్టబోయే పాపకు ఆయురారోగ్యాలు లభిస్తాయి.**

